# STUAP::GUNTUR
## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

| V.V.SRINIVASA RAO | M.VENKATA KOTAIAH | G.MOHANA RAO | S.RAMACHANDRAIAH |
|---|---|---|---|
| President | Hon'ble President | Finance Secretary | General Secretary |
| Cell : 9441213235 | Cell : 9491670154 | Cell : 9949522861 | Cell : 7729971463 |


# బదిలీలు - నిబంధనలు

**ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన నియమ నిబంధనలను జి.ఒ.ఎమ్మె.ఎస్. నెం. 32 తేది : 04-06-2017 విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి విడుదల చేశారు. ఉపాధ్యాయ బదిలీలు మన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీ కత్తి నరసింహారెడ్డి, పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీల నిరాహారదీక్ష ఫలితంగా వెలువడినవి.**

**1. బదిలీలు ఎవరికి వర్తిస్తాయి:-**

I

1. వీటిని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ బదిలీల నియమాలు అంటారు.
2. ఇవి ఈక్రింది వాటికి వర్తిస్తాయి.
   గ్రేడ్ -II హెడ్‌మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్‌లు, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు మరియు ఇతర సమాన కేటగిరీ వారికి వర్తిస్తాయి.
3. ఈ నియమాలు జి.ఒ. తేది 31-5-2017 నుండి తక్షణం అమలులోకి వస్తాయి.

**2. బదిలీలు చేసే విధానం :-**

II

1. ఈ క్రింది తెలుపబడిన గ్రేడ్-2 గజిటెడ్ హెడ్‌మాస్టర్లు/ఉపాధ్యాయులు (గవర్నమెంట్ /జిల్లాపరిషత్ /మండలపరిషత్) యజమాన్యాలలో పనిచేస్తున్నవారు బదిలీలకు అర్హులు.
   (ఎ) ఒకే పాఠశాలలో 5 - సంవత్సరాలు (ఏప్రిల్-22-2017) పూర్తిచేసుకున్న గ్రేడ్ -2 గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు బదిలీలు తప్పనిసరి.
   (బి) ఒకే పాఠశాలలో 8- అకడమిక్ సం॥లు (ఏప్రిల్ -30-2017) పూర్తిచేసుకున్న స్కూల్ అసిస్టెంట్‌లు / సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులులేదా తత్సమాన కేటగిరీవారికి బదిలీలు తప్పనిసరి.
   (సి) ఒక పాఠశాలలో చేరి, చేరిన తేదీ నుండి కనీసం 6 నెలలు పూర్తి చేసుకొన్నవారు (ఏప్రిల్ 30-2017 నాటికి) ఆపాఠశాలలో ఒక అకడమిక్ సం॥ పూర్తి చేసినట్లు.
   (డి) ఎవరైతే 30-4-2017 నాటికి 2 సం॥లోపు రిటైర్ అవుతున్నారో, వారు తప్పనిసరి బదిలీలో ఉన్నప్పటికి, అంటే 8 అకడమిక్ సం॥లు పూర్తి చేసుకొన్నప్పటికి, వారంతటవారు బదిలీకి దరఖాస్తు చేస్తే తప్ప, వారు బదిలీకానవసరంలేదు.
2. (ఎ) ది. 30-4-2017 నాటికి 50 సం॥లులోపు వయస్సు ఉండి బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న పురుష ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేయబడ్తారు.
   (బి) ఒకవేళ మహిళాప్రధానోపాధ్యాయులు అందుబాటులో లేక, 50 సం॥ల వయస్సు దాటిన (ది.30-4-2017 నాటికి) పురుష ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉంటే, వారిని బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బదిలీ చేయవచ్చును.

**3.** 2 సం॥లు పాఠశాల సర్వీసు పూర్తిచేసుకున్న ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బదిలీలకు అర్హులు. (ది.30-4-2017 నాటికి)

**4.** రేషనలైజేషన్ ద్వారా పోస్ట్ తొలగింపబడిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, రేషనలైజేషన్ ద్వారా కొత్తగా సృష్టించబడిన పోస్టులు గల పాఠశాలలకు కేటాయించబడుదురు. ఒకవేళ ఆ ఉపాధ్యాయులకు అలా కేటాయింపబడటం ఇష్టం లేకుంటే, వారు కౌన్సిలింగ్‌ద్వారా బదిలీలకు దరఖాస్తు చేసుకొనవచ్చును.
(బి) రేషనలైజేషన్ ద్వారా తొలగింపబడిన పోస్ట్‌లోగల ఉపాధ్యాయులను గుర్తించడానికి రెండు పద్ధతులు గలవు.
(1) సర్వీసు క్యాడర్ జూనియర్‌ను గుర్తించడం లేదా
(2) ఆ పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయుడు ఇష్టపూర్వకంగా వెళ్తూ రాత పూర్వకమైన హామీని తమ డి.డి.ఒ. ద్వారా పై అధికారులకు సమర్పించాలి. అపుడు అతని పోస్ట్‌ను రేషనలైజేషన్‌లో షిఫ్ట్ చేస్తారు.

**5.** 5 సం॥లు సర్వీసు చేసియున్న గ్రేడ్-II ప్రధానోపాధ్యాయులు గానీ, 8 సం॥ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు గానీ ఎన్.సి.సి ఆఫీసర్స్ అయి ఉంటే వారిని ఎన్.సి.సి యూనిట్ ఉన్న పాఠశాలకే బదిలీ చేస్తారు.
(6) గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు ఎవరైతే వారియొక్క 1st లాంగ్వేజ్‌గా ఉర్దూ /తమిల్/కన్నడ/ఒరియా మొదలైనవి

ప్రధాన సబ్జెక్టులుగా చదివి ఉంటారో వారికి, ఆయా మాధ్యమాలతో నడిచే పాఠశాలల్లో ప్రాధాన్యత ఇవ్వబడ్తుంది.

(7) ఒక పాఠశాలలో ఎన్ని సం॥ల సర్వీసు పూర్తిచేసాడు లేదా ఆయా క్యాడర్‌లలో ఎన్ని సం॥ల సర్వీసు పూర్తి చేసారు. అనేది బదిలీలకు అర్హతగా చూస్తారు.

(8) దృష్టి లోపమున్న ఉపాధ్యాయులు బదిలీల నుండి మినహాయింపబడ్తారు. కానీ వారు బదిలీలు కోరుకున్నచో బదిలీ కౌన్సిలింగ్‌కు వారు ధరఖాస్తు చేసుకొనవచ్చును.

(9) (ఎ) ఒకే రకమైన యాజమాన్యాల (Govt./MP/ZP) మధ్య మాత్రమే బదిలీలు జరుగుతాయి.

(బి) ఒకవేళ ఏదైన ఉపాధ్యాయుడు / ప్రధానోపాధ్యాయుడు వారి వారి మాతృయజమాన్యాలకు బదిలీ కోరుకుంటే, వెబ్‌కౌన్సిలింగ్‌లో ఖాళీగాఉన్న ఆ మాతృయజమాన్యాలను మాత్రమే ఎన్నిక చేసుకోవాలి.

(సి) బదిలీలు ఏజెన్సీ ప్రాంతం నుండి, మైదాన ప్రాంతానికి, మరియు మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతానికి జరుగుతాయి. (ఒకవేళ ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అక్కడ లోకల్ ట్రైబ్ అయితే అతనికి మినహాయింఉ ఉంటుంది).

(డి) జి.ఓ.ఎమ్.ఎస్. నెం.3 ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, తేది: 10-1-2000 ప్రకారం ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులు లోకల్ ట్రైబ్‌కు చెందినవారైతే వారిని ఏజెన్సీ ప్రాంతానికే బదిలీ చేయబడ్తారు.

(ఇ) ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న లోకల్ ట్రైబ్‌కు చెందని వారు మైదాన ప్రాంతానికి బదిలీ కోరుకొనవచ్చును.

(ఎఫ్) ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులు నింపబడనట్లైతే ట్రైబ్, మైదానప్రాంతంలో ఉన్న జూనియర్, సర్‌ప్లస్ టీచర్లను డిప్యూటేషన్ బేసిస్ మీద ఏజెన్సీ ప్రాంతాల్లో నియమిస్తారు.

**3. బదిలీలు షెడ్యూల్ వివరాలు :-** కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా తర్వాత తెలుపబడ్తాయి.

**4. బదిలీలు కౌన్సిలింగ్ :-** బదిలీల విధానం మొత్తం ఆన్‌లైన్ పద్ధతి ద్వారానే జరుగుతాయి.

**5. బదిలీలు ఆర్డరు :-** సంబంధిత ధృవీకృత అధికారి ద్వారా జారీ చేయబడ్తాయి.

**6. ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ - కామన్ పాయింట్స్ :-** (గరిష్ట ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ - 28)

(1) సర్వీసు పాయింట్స్

(ఎ) క్యాటగరీ - IV లో ప్రతి సం॥ సర్వీసుకు - 2 (సి) క్యాటగరీ - II లో ప్రతి సం॥ సర్వీసుకు - 0.5

(బి) క్యాటగరీ - III లో ప్రతి సం॥ సర్వీసుకు - 1 (డి) క్యాటగరీ - I లో ప్రతి సం॥ సర్వీసుకు - 0

ఇందులో గరిష్ట పాయింట్ల సంఖ్య “<u>16</u>” కు మించదు. (అనగా గరిష్టంగా 8 సం॥లు x 2 పాయింట్లు ప్రతి సంవత్సరానికి - క్యాటగిరి - IVలో)

(2) క్యాటగిరీ వారీగా విభజన చేయబడిన హ్యాబిటేషన్స్ /టౌన్స్ :-

క్యాటగిరీ - I :- 20% HRA గల హ్యాబిటేషన్స్ /టౌన్స్

క్యాటగిరీ - II :- 14.5% HRA గల హ్యాబిటేషన్స్ /టౌన్స్

క్యాటగిరీ - III :- 12% HRA గల హ్యాబిటేషన్స్ /టౌన్స్

క్యాటగిరీ - IV :- 12% HRA ఉండి, ప్రధానరహదారికి కనెక్టివిటి లేని హ్యాబిటేషన్స్ /టౌన్స్

(3) జిల్లా కలెక్టర్ /మెజిస్ట్రేట్ వారు హ్యాబిటేషన్స్ వాటి వాటి క్యాటగిరీలుగా లిస్ట్ చేసి విడుదల చేస్తారు. అదే ఫైనల్‌గా తీసికొనబడ్తుంది.

(4) మొత్తం సర్వీసులో ప్రతి సంవత్సరానికి <u>0.5</u> పాయింట్లను పరిగణనలోనికి తీసుకొంటారు.

**7. ప్రత్యేక పాయింట్లు (Extra Points) :-** (ఇందులో గరిష్టంగా ఇవ్వతగ్గ పాయింట్స్ - 22)

| | |
|---|---|
| (1) గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల యొక్క రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు | 5 పాయింట్స్ |
| (2) వివాహం కాని మహిళా ఉపాధ్యాయులకు | 5 పాయింట్స్ |
| (3) Spouse క్యాటగిరీ వారికి (సంబంధిత ధృవీకృత అధికారి ద్వారా Spouse Certificate జతపరచాలి) | 5 పాయింట్స్ |
| (4) ఎన్.సి.సి ఆఫీసర్లగా లేదా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు | 2 పాయింట్స్ |
| (5) ట్రైబల్ ఏరియాలో పనిచేయుటకు సమ్మతం తెల్పినచో (వీరు Web option లో 1st Priority గా Tribal Agrea Choose చేయాలి) | 2 పాయింట్స్ |
| (6) A.P. - “e-knowledge” లేదా A.P. Subject Forum లో రిజిష్టర్ అయి ఉండి అందులో Active గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లైతే | 1 పాయింట్స్ |

**8. రేషనలైజేషన్ పాయింట్లు :-**

VIII రేషనలైజేషన్ ఎఫెక్ట్ అయ్యే ఉపాధ్యాయులకు ఎక్స్‌ట్రా 2 పాయింట్స్

(అయితే 5 సం॥లు పూర్తి చేసిన హెచ్.ఎమ్‌కు లేదా 8 సం॥లు పూర్తి చేసిన టీచర్స్‌కు ఈ రేషనలైజేషన్ ఎఫెక్ట్ అయినప్పటికి వారికి ఈ పాయింట్స్ వర్తించవు) వీరు ఖచ్చితంగా వెబ్‌కౌన్సిలింగ్‌కు అటెండ్ అవ్వాలి.

**9. Performance కు సంబంధించిన పాయింట్లు :-** ఇందులో గరిష్టంగా ఇవ్వదగ్గ పాయింట్స్ - 27

(1) పాఠశాలకు సంబంధించిన Performance Points:-

(ఎ) గత రెండు విద్యా సం॥లలో పాఠశాలలో Enrollment 10-20% పెంచినట్లైతే — 6 పాయింట్స్

(Aadhar based U-Dise data on 31st December will be taken)

(బి) 100% విద్యార్థులు పై తరగతులకు వెళ్ళినట్లైతే — 5 పాయింట్స్

(గత రెండు విద్యా సంవత్సరాల్లోని U-Dise data ఆధారంగా)

(సి) సి.సి.ఇ. ఆధారంగా మార్కులు లేదా గ్రేడ్‌ల ఆధారంగా

(I) 80% విద్యార్థులు బి-2 లేదా above grade సాధిస్తే — 6 పాయింట్స్

(II) ≥ 50 ≤ 80% మధ్య విద్యార్థులు బి-2 లేదా above grade సాధిస్తే — 4 పాయింట్స్

(III) ≥ 25 ≤ 50% మధ్య విద్యార్థులు బి-2 లేదా above grade సాధిస్తే — 2 పాయింట్స్

పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని బట్టి వచ్చే పాయింట్స్

(ఇవి కేవలం హెచ్.ఎమ్‌లకు మాత్రమే-మరియు సంబంధిత ధృవీకృత అధికారి (డిప్యూటీ.ఇ.ఒ) సర్టిఫికేట్‌ను జతపర్చాలి)

(1) 95-100% పాస్ ఉంటే — 6 పాయింట్స్

(2) 85-95% పాస్ ఉంటే — 4 పాయింట్స్

(3) 50-85% పాస్ ఉంటే — 2 పాయింట్స్

(డి) M.D.M. indent ను on line లో intime లో సబ్‌మిట్ చేస్తే వచ్చే పాయింట్స్

(ఇది కేవలం హెచ్.ఎమ్‌కు మాత్రమే వర్తిస్తాయి) ఎన్.ఐ.సి డేటాను బేస్ చేసుకుని

(I) 90% intime లో సబ్‌మిట్ చేస్తే — 2 పాయింట్స్

(II) 80-90% intime లో సబ్‌మిట్ చేస్తే — 1 పాయింట్

(ఎఫ్) ప్రతి రోజు విద్యార్థులు తీసుకొనే ఎమ్.డి.ఎమ్. రిపోర్ట్‌ను ఆన్‌లైన్‌లో ఎమ్.డి.ఎమ్-ఏప్ ద్వారా లేదా ఎస్.ఎమ్.ఎస్ ద్వారా intime లో సబ్‌మిట్ చేస్తే వచ్చే పాయింట్స్ (ఇది కేవలం హెచ్.ఎమ్‌కు మాత్రమే వర్తిస్తాయి)

(I) 90% పాఠశాల పనిదినాలల్లో చేస్తే — 2 పాయింట్స్

(II) 80-90% పాఠశాల పనిదినాలల్లో చేస్తే — 1 పాయింట్

**10. వ్యక్తిగత పాయింట్లు :-** (ఇవి గరిష్టంగా 23 వరకు వస్తాయి.)

(a) (i) National Best Teach Award Winner — 6 పాయింట్స్

(ii) State Best Teacher Award Winner — 5 పాయింట్స్

(ఇది కేవలం 5/8 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వర్తిస్తాయి)

(బి)గత రెండు విద్యా సం॥ల్లో సంబంధిత ఉపాధ్యాయుని తరగతిలో గల విద్యార్థులు మార్కులు లేదా గ్రేడ్స్ - సి.సి.ఇ ఆధారంగా ఇచ్చే పాయింట్స్

(I) 80% లేదా ఆపైన విద్యార్థులు సాధించిన బి-2 లేదా ఆపై గ్రేడ్స్‌కు — 6 పాయింట్స్

(II) ≥ 50 ≤ 80% విద్యార్థులు సాధించిన బి-2 లేదా ఆపై గ్రేడ్స్‌కు — 4 పాయింట్స్

(III) ≥ 25 ≤ 50% విద్యార్థులు సాధించిన బి-2 లేదా ఆపై గ్రేడ్స్‌కు — 2 పాయింట్స్

(సి) సంబంధిత ఉపాధ్యాయుని సబ్జెక్ట్‌లో 10వ తరగతి విద్యార్థులు పాస్ పర్సంటేజ్ ఆధారంగా ఇచ్చే పాయింట్స్

(i) 90% to 100% Pass in Concerned Subject — 5 పాయింట్స్

(ii) 80% to 90% Pass in Concerned Subject — 3 పాయింట్స్

(డి) SAAP/SGF/ Govt Recognised Organisations ఆధ్వర్యంలో నిర్వహించబడిన State/National Level ల్లోని Sports & Games లో విద్యార్థులు పాల్గొన్నట్లైతే వాని ద్వారా వచ్చే పాయింట్స్

నేషనల్ లేవల్ — 6 పాయింట్స్

స్టేట్ లేవల్ — 4 పాయింట్స్

(ఇది కేవలం హెచ్.ఎమ్‌కు మరియు పి.ఇ.టి.లకు వర్తిస్తాయి)

పి.ఇ.టి.లకు హెచ్.ఎమ్ ఇచ్చే సర్టిఫికెట్, హెచ్.ఎమ్‌కు ఎస్.ఎమ్.సి. చైర్‌పర్సన్స్ ఇచ్చే సర్టిఫికెట్ సమర్పించాలి.

(ఇ)Science Fair, Exhibitions / Inspire participation in State/Central Level సంబంధిత హెచ్.ఎమ్. మరియు సైన్స్ ఉపాధ్యాయులకు వర్తిస్తుంది.

**11. ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకేరకమైన పాయింట్లు వస్తే ఈక్రింది నియమాలు పాటిస్తారు అవి :-**

XI (i) క్యాడర్ సినియర్‌కు ప్రాధాన్యత నివ్వడం., (ii) ఇద్దరికి ఒకే క్యాడర్ సినియర్టీ ఉంటే డేట్ ఆఫ్ బర్త్‌ని బట్టి సీనియర్ల్‌కు ప్రాధాన్యత నివ్వడం., (iii) మహిళా ఉపాధ్యాయునులకు ప్రాధాన్యతనిస్తారు.

**12. Preferential Categories :- Entitlement Points లో సంబంధం లేకుండా**

XII **ఈక్రింది ఇవ్వబడిన వారికి క్రమంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. :-**

(i) 70% లేదా ఆపైన ఉన్న వికలాంగులకు (ortho./VH/HI) (ii) Widows వితంతులకు,

(iii) Legally Separated Women-Including Muslim women who was separated according to Muslim Personal Law.

(డి) ఈక్రింది తెలుపబడిన వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న సంబంధిత ఉపాధ్యాయులకు అవి :-
(i) Cancer (ii) Open Heart SurgeryÈA.S.D. (iii) Neuro Surgery (iv) Bone T.B. (v) Kidney Transplantation / Dialysis (VI) Spinal Surgery

(ఇ) సంబంధిత ఉపాధ్యాయులపై ఆధారపడిన తల్లి , తండ్రి, పిల్లలు మరియు స్పౌజ్ ఎవరైన మెంటల్ రిటార్డ్ అయి ఉండి చికిత్స పొందుచూఉంటే

(ఎఫ్) సంబంధిత ఉపాధ్యాయుల పిల్లలు గుండెలో రంధ్రాలుండి చికిత్స పొందుచున్నట్లైతే

(జి) సంబంధిత ఉపాధ్యాయుల పిల్లలు బాల్యం నుండే షుగర్ సంబంధిత వ్యాధితో (Juvenile Diabetis) బాధపడుచున్నట్లైతే (హెచ్) సంబంధిత ఉపాధ్యాయుల పిల్లలు రక్తహీనతతో (Thalassnina Disease) బాధపడుచున్నట్లైతే

(హెచ్) సంబంధిత ఉపాధ్యాయుల పిల్లలు రక్తం గడ్డ కట్టని సంబంధిత వ్యాధితో (Hemophilia Disease) బాధపడుచున్నట్లైతే

(ఐ) కండరాల క్షీణతకు సంబంధించిన వ్యాధి (Muscular Distropia) గ్రస్తులు

(జె) Arms/Navy/Airforce spouse అయితే పైన ప్రాదన్యత క్రమము పరిగణింపబడును.

నోట్ : 1 సంబంధిత ప్రధానోపాధ్యాయులు అయితే - స్పెషల్ కేటగిరి పాయింట్స్ / ప్రిఫెన్షియల్ కేటగిరి పాయింట్స్‌ను 5 సం॥లకు ఒకసారి మాత్రమే ఉపయోగించుకోవాలి. అది ఎస్.ఆర్.లో ఎంట్రీ వేయాలి.
అలాగే ఇతర ఉపాధ్యాయులయితే 8 సం॥లకు ఒకేసారి ఉపయోగించుకోవాలి. అది ఎస్.ఆర్.లో ఎంట్రీ వేయాలి.

నోట్ : 2 ఒకవేళ Special Category/Preferential Category Points ఉన్నవారైనప్పటికీవారు ఈపాయింట్స్ ఉపయోగించుకోనవచ్చును.

**13. Notification of Vacancies :-** (i) పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు, తప్పనిసరి బదిలీ ద్వారా ఏర్పడిన ఖాళీలు, ఒక సంవత్సరం పైబడిన అనధికారిక శెలవులో ఉన్న ఖాళీలు, ఏజెన్సీలో భర్తీ కానివి స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ అయిన భాషా పండితులు పోస్టులు, ఇటీవల ఎమ్.ఇ.ఒ.లుగా కోరుకున్న ప్రధానోపాధ్యాయుల ఖాళీలను మరియు బదిలీకి ధరఖాస్తు చేసుకొన్న ఉపాధ్యాయులు పనిచేస్తున్న స్థానాలు వెబ్ నందు ఉంచుతారు.
(ii) ఒక నెల పైబడి సెలవులో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను పని సర్దుబాటు ద్వారా భర్తి చేస్తారు.
(iii) రేషనలైజేషన్ పూర్తి అయిన తరువాత కన్సాలిడేషన్ కాని సింగిల్ టీచర్ స్కూల్స్‌కు అదనంగా 2వ పోస్టు కేటాయిస్తారు.
(iv) అడహక్ ప్రమోషన్లు పొందిన HM's, Pandits & PET లకు ట్రాన్స్‌ఫర్ కౌన్సిలింగ్ అయిన తర్వాత మిగిలిన ఖాళీలతో మాత్రమే కౌన్సిలింగ్ ద్వారా ప్లేస్‌కి కేటాయిస్తారు.

**14. Publication of Vacancies and seniority List :-**
కేటగిరి వారిగా పాఠశాల వివరాలు, ఖాళీల వివరాలు, బదిలీకి దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల వారికొచ్చిన పాయింట్లు ఆధారంగా జాబితా మొదలగునవి వెబ్ నందుంచుతారు. అలాగే ఆర్.జె.డి. / డి.ఇ.ఒ. కార్యాలయం వద్ద డిస్‌ప్లేచేస్తారు.

**15. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేయడం మరియు Web Counselling :-**
https://cse.ap.gov.in నందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. తదుపరి ప్రింట్ తీసిన దరఖాస్తును కావల్సిన ధృవపత్రాలతో సంబంధిత అధికారి సమర్పించాలి. ఒకసారి మాత్రమే దరఖాస్తు చేయాలి. ప్రొవిజనల్ సీనియార్టి లిస్ట్ నందు ఏవైనా అభ్యంతరాలు ఉంటే సరిచేసి తరువాత తుది జాబితా విడుదల చేస్తారు. తప్పనిసరి బదిలీ వారు దరఖాస్తు చేయకున్నా, వెబ్ నందు ఆప్షన్స్ ఇవ్వకపోయిన సంబంధిత ఉపాధ్యాయునిపైన, హెచ్.ఎమ్‌పైన, అధికారులపైన చర్యలు తీసుకొంటారు. సదరు ఉపాధ్యాయుని జిల్లాలోని మిగిలిన ఖాళీలలో కేటగిరి -3/4 లకు బదిలీ చేస్తారు.

**16. అభ్యంతరాలు, అప్పీలు, రివిజన్ కమిటీలు మొదలగున్నవి :-** సీనియార్టి జాబితాపై ఏవిధమైన అభ్యంతరాలున్నా ఆన్‌లైన్ ద్వారా సంబంధిత ధృవపత్రాలతో సమర్పించాలి. వాటిని సంబంధిత అధికారులు సరిచేసి వెబ్‌నందు ఉంచాలి.
కేటగిరి వారీగా, యాజమాన్యవారీగా కౌన్సిలింగ్ మరియు పోస్టింగ్ ఆర్డర్స్ కొరకు కొన్ని కమిటీలు ఏర్పరచాలి.
బదిలీ ఆర్డర్ వచ్చిన వారం రోజుల లోపు నూతనంగా కేటాయింపబడిన పాఠశాలలో చేరాలి. పాఠశాలలో బదిలి అయిన ఉపాధ్యాయులలో 50%మందిని మాత్రమే రిలీవ్ చేస్తారు. మిగిలిన వారిని ప్రత్యామ్నాయం వచ్చిన తరువాత రిలీవ్ చేస్తారు.
పాఠశాలల్లో బదిలీ అయిన ఉపాధ్యాయులలో 50% మాత్రమే రిలీవ్ చేస్తారు. పాఠశాలలో ఒక టీచరు ఉన్నప్పుడు సబ్‌స్టిట్యూట్ లేనప్పుడు అతనిని రిలీవ్ చేయరాదు. ఇద్దరు టీచర్లు ఉన్నప్పుడు సబ్‌స్టిట్యూట్ లేకుండా జూనియర్ టీచర్‌ను రిలీవ్ చేయరాదు. (సబ్జెక్ట్ టీచర్లయినా) ముగ్గురు టీచర్లున్నప్పుడు ఇద్దరు జూనియర్ టీచర్లకు (సబ్జెక్ట్ టీచర్లయినా) బదిలి చేయరాదు.
తప్పనిసరిగా బదిలీ కావలసినవారు బదిలీ కొరకు దరఖాస్తు చేసుకోకపోతే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ కాగా మిగిలిన ఖాళీలలో నియమిస్తారు.
అధికృత అధికారి ఇచ్చిన బదిలీ ఆర్డర్‌పై వారి పైఅధికారికి ఏవైన అభ్యంతరాలుంటే అప్పీలు చేసుకొనవచ్చును. ఆర్డరు వచ్చిన 10రోజులలో అప్పీలు చేసుకోవాలి. సదరు అప్పిలేట్ అధికారి ఆ అభ్యంతరాన్ని 15రోజులలోపు పరిష్కరించాలి. ఇంకా అభ్యంతరాలుంటే పాఠశాల విద్యాసంచాలకులు సుమోటగా అభ్యంతరాన్ని 4 వారాల్లోగా రివిజన్ చేయవచ్చును.
మొత్తం బదిలీల ప్రక్రియలో ఏవిధమైన తప్పుడు సమాచారమిచ్చినా, సంబంధిత ఉపాధ్యాయులపై / అధికారులపై సి.సి.ఎ రూల్స్ అనుసరించి చర్యలు తీసుకొనబడతాయి.

**డిమాండ్స్ :** ఉపాధ్యాయ సంఘాలతో మే 1, 2017న విశాఖ సమావేశంలో గౌరవ విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. 2. వెబ్ కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలి. 3. పెర్‌ఫార్మెన్స్ పాయింట్లను తొలగించాలి. 4 రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత తగదు. 5. ఫాఫ్టో జాక్టో ప్రతిపాదనల ప్రకారం బదిలీల ఉత్తర్వులు సవరించాలి. 6. బదిలి అయిన ప్రతి ఉపాధ్యాయుని తప్పక రిలీవ్ చేయాలి. 7. డి.ఇ.ఒ. పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను బదిలీ అయిన 15 రోజులు తదుపరి విద్యార్థుల సంఖ్య ననుసరించి పాఠశాలలకు కేటాయించాలి. 8. క్యాటగిరి - I వారికి పాయింట్లు కేటాయించాలి. 9. స్పౌజ్, రేషనలైజేషన్ పాయింట్ల వెయిటేజ్‌ను పెంచాలి.